

ధర్మస్థల కేసు: తప్పు ఎవరు చేసినా చర్యలు తప్పవు

AKANDA BHOOMI    RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక

సంపుటి : 03   సంచిక : 194   ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య   పేజిలు : 08,   ఆదివారం 24-08-2025   సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

## అలాగైతే అమెరికానే గట్టిగా స్పందించాలి: జెలెన్స్కీ

ద్వైపాక్షిక చర్చలకు రష్యా సానుకూలంగా స్పందించకపోతే అమెరికానే కలుగజేసుకొని గట్టిగా ప్రతిస్పందించాలని ఉక్రెయిన్ కోరింది.



ద్వైపాక్షిక చర్చలకు రష్యా సానుకూలంగా స్పందించకపోతే అమెరికానే కలుగజేసుకొని గట్టిగా ప్రతిస్పందించాలని ఉక్రెయిన్ కోరింది. ఈ మేరకు కీవ్ అగ్రరాజ్యాన్ని అభ్యర్థించింది.తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందిస్తూ భూభాగం విషయంలో రష్యా ఎలాంటి రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందో అన్న విషయంపై స్పష్టత లేదన్నారు. మిగతా 2లో

## 5.5 కోట్ల మంది టార్గెట్, వారికి నిలుపుదల

అమెరికాలో వీసాల విషయంలో ట్రంప్ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది.



వాషింగ్టన్: అమెరికాలో వీసాల విషయంలో ట్రంప్ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. అమెరికా ఉన్న సుమారు మిగతా 2లో

## అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి




- కోనసీమలో గోదావరి ఉధృతి.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు
- కోనసీమలో గోదావరి వరద పరిస్థితిపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- గోదావరి ఉధృతితో నీట మునిగిన పలు లంక గ్రామాలు
- ప్రాణాలకు తెగించి పడవలపైనే ప్రజల రాకపోకలు
- సహాయక చర్యల్లో జాప్యం వద్దని మంత్రి కీలక సూచనలు

## ఇకపై ఏటా డీఎస్సీ..

మంత్రి నారా లోకేశ్ తాజా ప్రకటన

గత 14నెలల్లో సమర్థంగా సంస్కరణలు అమలుచేశాం

తల్లికి వందనం చివరి దశ నిధుల విడుదల

ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే

రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం.ఇకపై ప్రతిఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృధా చేయవద్దు.

ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం, సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు.

అసర్ నివేదిక ప్రకారం ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వస్థానంలో ఉంది, ఈ పరిస్థితిలో మార్పు రావాలి.

రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, మిగతా 2లో



## 'ఈ అరాచకాలకు చంద్రబాబే రాజగురువు'




- టీడీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు చేస్తున్న గలీజు పనులకు చంద్రబాబు నాయుడే రాజగురువు అని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ ధ్వజమెత్తారు.
- టీడీపీ అనేది డర్టీ పార్టీ అని, ఆ పార్టీ నేతలు చేసేవన్నీ డర్టీ పనులేనని మండిపడ్డారు.
- తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. 'జనానికి టీడీపీ అనే డర్టీ పార్టీ మీద చిరాకు వేసింది.

ఏపీ

## బీహార్ యాత్రలకు.. తెలంగాణ హెలికాప్టర్

యూరియా విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మిస్ మేనేజ్‌మెంట్, కృత్రిమ కొరత సృష్టించడం మూలంగా అన్నదాతలు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయనుందని తెలిపారు.



యూరియా విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మిస్ మేనేజ్‌మెంట్, కృత్రిమ కొరత సృష్టించడం మూలంగా అన్నదాతలు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

## ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో ముందు వెళ్తోంది

కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంటు అంటేనే కాంగ్రెస్

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్

2,600 మంది విద్యార్థులు చదువుకునేల వసతులు కల్పిస్తున్నాం

దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ ఉంది

జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేల వసతులు కల్పిస్తున్నామని అన్నారు.

గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో ముందు వెళ్తోందని చెప్పారు.

దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ ఉందని, జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తామని అన్నారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంటు అంటేనే కాంగ్రెస్ అన్నారు.



హైదరాబాద్: సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా మిగతా 2లో

## క్యూలైన్లలో రైతులు.. స్టార్ హోటళ్లలో మంత్రులు




- రైతులు క్యూలైన్లలో అవస్థలు పడుతుంటే.. మంత్రులు మాత్రం స్టార్ హోటళ్లలో సేద తీరుతున్నారని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.
- యూరియా అందుబాటులో పెట్టకుండా రైతులను నిందిస్తున్నారని పేర్కొన్నారు.
- వీళ్లు సర్కారు నడుపుతున్నారా ? లేక సర్కస్ నడుపుతున్నారా?

రైతులు క్యూలైన్లలో అవస్థలు పడుతుంటే.. మంత్రులు మాత్రం మిగతా 2లో

## యూరియా కొరతకు బాధ్యత ఎవరిది..

ప్రభుత్వానికి మాజీ మంత్రి కాకాణి సూటి ప్రశ్న

యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది: ప్రభుత్వంపై కాకాని తీవ్ర ఆరోపణలు

కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందన్న కాకాని

రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది

బస్తాకు రూ.200 అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణ



రాష్ట్రంలో యూరియా కొరతకు బాధ్యత కేంద్రానిదా లేక రాష్ట్ర ప్రభుత్వానిదా అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సీఎం చంద్రబాబు ను ప్రశ్నించారు. ఆయన తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా మీడియాతో మాట్లాడతూ.. మిగతా 2లో

## భగవంతుడిని రాజకీయ ఉచ్చులోకి లాగే ఇలాంటి పార్టీ ఉండడం బాధాకరం

జగన్, వైసీపీ నేతలపై ఆనం ఫైర్

దేవాలయాలపై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

ఆలయాల ప్రతిష్ఠ దెబ్బతీస్తూ జగన్ సైకో ఆనందం పొందుతున్నారని విమర్శలు

ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని వ్యాఖ్యలు



రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని, దేవాలయాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మిగతా 2లో

## మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?



- కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ జగ్గారెడ్డి ఫైర్
- కాంగ్రెస్ పార్టీ చిల్లర పార్టీగా కనిపిస్తోందా? అని మండిపాటు
- కాంగ్రెస్ లేకపోతే అమెరికాలో జీతానికి పనిచేసేవాడివని వ్యాఖ్య

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

## సురవరం మరణం రాష్ట్రానికి తీరని లోటు





**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ పార్టీ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు కేర్ హాస్పిటల్ లో సురవరం సుధాకర్రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప ఆదర్శవంతులు అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు....

## నేలరాలిన అరుణతార....



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు, వామపక్ష ప్రజాతంత్ర వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్యగౌడ్, డాక్టర్ కుడుదుల నగేష్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ జిల్లా కార్యదర్శి పంగ రవి, సి పి ఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కామెడీ ఉప్పలయ్య, సిపిఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి నాయకులు బొమ్మకంటి సిద్దిరాజు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి రేగు బాల నరసయ్య, లు అన్నారు. శనివారం నాడు వారు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఐ అనుబంధ సంస్థలో వివిధ సంస్థలలో పనిచేసే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, నల్లగొండ ఎంపీ, సిపిఐ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన అనేక రాజకీయ సంక్షోభాలను చాకచక్యంగా పరిష్కరించి, గొప్ప రాజకీయ నేతగా వెలుగుందారని గుర్తు చేశారు. ఆయన నిరాడంబర జీవిగా ఎందరికో ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఆయన మరణం దేశ, రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మాగంటి మాధవరావు భౌతిక కాయానికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**జలదంకి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ కర్కోటకవారి పాలెం గ్రామ నివాసి టి సి ఎస్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి మాగంటి మాధవ గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వారి నివాసానికి వెళ్లి, మాగంటి మాధవరావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల నాయకులు మరియు గ్రామ నాయకులు ఉన్నారు.

## ఆంధ్రకేసరి జీవితం యువతకు ఆదర్శం - ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం చిరస్మరణీయం
- భావి తరాలకు ఆదర్శం



**కోవూరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం చిరస్మరణీమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం టంగుటూరి ప్రశాశం పంతులు జయంతి సందర్భంగా నగరంలోని విపిఆర్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్థ జీవితం భావితరాలకు ఆదర్శమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేశారన్నారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్ ని పునర్ నిర్మించి రైతులను ఆదుకున్న మహానుభావులని ప్రకాశం పంతులు పాలనా దక్షతను నెమరవేసుకున్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..!

మురికి కాలువలో పూడిక తీసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

అండర్ డ్రైనేజీ తోనే ఉదయగిరిలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం..!

ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**ఉదయగిరి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోశనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రం చేశారు. డ్రైనేజీ లో ఉన్న పూడికను తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా వ్యాధులు ప్రాబలకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఉదయగిరి పట్టణంలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని దీనికి పరిష్కారం మార్గం అండర్ డ్రైనేజీ అని తెలిపారు. దానికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అందరూ బాధ్యతగా స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు..

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**జలదంకి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** జలదంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం నాయకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తోను ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చట్లు



**కాకినాడ జిల్లా పెద్దాపురం, జగంపేట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురం నియోజవర్గంలో పెద్దాపురంలో స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూతోను, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ తోను ముచ్చరించారు. ముఖ్యంగా పుష్కర అంతర్భాగం తాళ్లూరు లిఫ్ట్ కు 52 కోట్లు నిధులు మంజూరు చేసి క్యాబినెట్ ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తండ్రి కొడుకులు రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ముఖ్యంగా వందలాదిమంది ఆటో డ్రైవర్లకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించుకున్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్ద పోతన్నగారి రాము పటేల్ ఎన్నిక








**ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా పెద్దపోతన్న గారి రాము పటేల్ ను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలోని న్యూ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జిల్లా బీసీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు క్రిస్టోఫర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ కుమార్ పటేల్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరి డోంగ్లీ శ్రీనివాస్, రాష్ట్ర-జిల్లా బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలి అని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియమించబడింది. జిల్లా అధ్యక్షులుగా పెద్దపోతన్నగారి రాము జిల్లా ఉపాధ్యక్షులుగా నాగం దేవేందర్, గంధపు రాజు, ప్రధాన కార్యదర్శిగా పోగు పండు వర్కింగ్ ప్రెసిడెంట్గా బుడాల శ్రీనివాస్, బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక ఆకర్షణగా జిల్లా జిల్లా అధ్యక్షుని నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అందజేయగా, సభలో ఘనంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భం పై రాము పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల అభ్యున్నతి, సమాజ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నిక అయినటువంటి జిల్లా కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాఘవాపురం, వెంకిర్యాల రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్....






**బీబీనగర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల, రాఘవపురం రోడ్డు మరమ్మత్తు చర్యలను వెంటనే చేపట్టి, ప్రయాణికులు, వాహనదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వెంకిర్యాల గ్రామంలో యువజన సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాఘవపురం, మంచిర్యాల రోడ్డు గుంతల మయంగా మరి, ప్రమాదాలకు నిలయం అవుతున్న విషయాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు తమ పదవులను కాపాడుకోవడానికి చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదని ఆరోపించారు. రాఘవాపురం, వెంకిర్యాల మీదుగా అనేకమంది విద్యార్థులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, గ్రామ ప్రజలు రాత్రి సమయాలలో ప్రయాణం చేస్తుంటారని తెలిపారు. రోడ్డు గుంతలుగా మారి, వర్షాల కారణంగా అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు కోకొల్లలు అని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న రోడ్ల పరిస్థితి ఏమాత్రం మారడం లేదని చెప్పారు. ఎన్నికల సమయాలలో ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేస్తున్న నేతలు, ప్రజా ప్రతినిధులు అవ్వగానే ప్రజా సమస్యలను పక్కన పెడుతూ, గ్రామాల అభివృద్ధి పై కనీసం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం, ప్రత్యేక అధికారుల హయాంలో గ్రామాలలో అభివృద్ధి కొంటుపడిందని చెప్పారు. నాయకులు, అధికారులకు కనీస చిత్తశుద్ధి ఉంటే వెంటనే రోడ్డు మరవత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు మాదారం శివకుమార్, గ్రామ యువకులు ఎదులబాదు లక్ష్మీనారాయణ, శివకుమార్, జీవన్, సాయి, తదితరులు పాల్గొన్నారు....

# తుది శ్వాస విడిచిన పోరు బిడ్డ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి... నివాళులర్పించిన సివిఆర్ ఫౌండేషన్







**రంగారెడ్డి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ సి ఆర్ ఫౌండేషన్ సలహాదారు , మాజీ గౌరవ అధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శనివారం కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ హాలులో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. సి.ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర రావు, కోశాధికారి చెన్నకేశవరావు.సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపన దగ్గర నుండి పలు ఉన్నత హోదాలలో ఫౌండేషన్ అభ్యున్నతికి తుది శ్వాస వరకు కృషి చేశారని, పార్లమెంట్ సభ్యునిగా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ,కార్మిక- కర్షక, పీడత ప్రజల హక్కులు రక్షించడానికి శాయశక్తుల కృషి చేశారని ఈ సందర్భంగా ప్రసంగించిన సీ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి. చెన్నకేశవ రావు, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోశ్యభట్ల కల్పన పేర్కొన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు,సుధాకర్ రెడ్డి సతీమణి బీ.వీ విజయలక్ష్మి కుమారులు నిఖిల్,కపిల్ తదితర కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ మండవ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్య, యన్. రాజేంద్ర రావు, మహిళాసంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు శ్రీమతి వి. లలిత, . సీనియర్ పాత్రికేయులు డాక్టర్. ఏబికె ప్రసాద్, సీనియర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిభ, సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ, వారి సతీమణి శేర్లింగంపల్లి మహిళా మండల కార్యదర్శి వరలక్ష్మి, విశ్రాంత సైంటిస్ట్ మల్లంపాటి వెంకటేశ్వరరావు , వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్,వృద్ధాశ్రమ వాసులు,విద్యార్థినిలు తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## ఆలేరులో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి....

**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆలేరులో గత నాలుగు సంవత్సరాల నుండి ఆధార్ కేంద్రం లేకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు, బాలింతల తల్లులు పేర్లు మార్చుకునేందుకు, కొత్తగా చిన్న పిల్లలకు ఆధార్ నమోదు చేసేందుకు, పూర్వపు ఆధార్ కార్డులలో చిన్న చిన్న పొరపాట్లు సవరణ చేసేందుకు ప్రస్తుతం ఆలేరులో ఆధార్ కేంద్రం లేకపోవడం వలన జిల్లా కేంద్రం భువనగిరి, పక్క జిల్లా కేంద్రం అయిన జనగాం లాంటి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఆధార్ కార్డును సవరణ చేసుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లడం వలన వారి వృత్తులు, బస్ ఛార్జీలు చెల్లించి, వ్యయ ప్రయోగాలు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. స్థానిక తహసిల్దార్ పర్యవేక్షణలో సవరణలు జరగాలి, అందుకోసం తహసిల్దార్ ఆధార్ కేంద్రాల నిర్వహకులను సమావేశపరిచి, ఆధార్ కార్డులు కల్పించడానికి కృషి చేయడంలో వైఫల్యం చెందాలని ఆరోపిస్తున్నారు. వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరుతున్నారు....

## బిఆర్ఎస్ నాయకుని మాతృమూర్తిని పరామర్శించిన బిక్షమయ్య



**గుండాల ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ మాతృమూర్తి మహమ్మద్ కాలుకు శాస్త్ర చికిత్స చేయించుకుని, నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ శనివారం నాడు ఖలీల్ నివాసానికి వెళ్లి ఆయన మాతృమూర్తి మలాన్ ని పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మందడి రామకృష్ణారెడ్డి, గిరికత్తుల శ్రీనివాస్, మాదరబోయిన శ్రీనివాస్, రామల్లు, మద్దుల బాల్రెడ్డి, అనపర్తి బిక్షం, కిష్టయ్య, మలాన్ బి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని మగ్దుమ్ భవన్ లో రేపు మధ్యాహ్నం మూడు గంటలకు సందర్శనకు ఉంటుంది




**హైదరాబాద్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సి ఆర్ ఫౌండేషన్), సలహాదారు, మాజీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి హైదరాబాదులో తుది శ్వాస విడిచారని తెలియజేయడానికి చింతిస్తున్నామన్నారు, సుధాకర్ రెడ్డికి నివాళులర్పించేందుకు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కొండాపూర్ లోని సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి వచ్చి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి పార్థీవ దేహం ప్రజల సందర్శనార్థం రేపు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ లో పార్థివదేహాన్ని ఉంచబడుతుంది. తదుపరి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహం గాంధీ మెడికల్ కాలేజ్ కు అప్పగించబడుతుంది. ఆయన నేత్రాలు ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి దానం చేయబడినవి.

## ఓటు చోరీకి పాల్పడినట్టు నిరూపించిన రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతూ..

ర్యాలీతో పాటు ధర్నా... జరిపేటి జైపాల్...




**శేరిలింగంపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఎలక్షన్ కమిషన్ నరేంద్ర మోడీ ప్రభుత్వం కుమ్మక్కై ఓట్ చోరీకి పాల్పడినట్టు నిరూపించిన రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతూ శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ ధర్నాకుముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ అధ్యక్షతన జరిగింది . కార్యక్రమంలో భాగంగా చందానగర్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ. నినాదాలతో పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో భాగంగా యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎన్.ఎస్.యు.ఐ స్టూడెంట్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వరదలలో నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్...



**బూర్గంపాడు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల గోదావరి వరదలలో మునిగిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో గోదావరి వరదలలో మునిగిన పంట పొలాలను ఆయన సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు ప్రభుత్వం సర్వే చేసి, ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు భూములను కౌలుకు తీసుకొని ఒక్కో ఎకరానికి లక్ష రూపాయల పెట్టుబడి పెట్టారని తెలిపారు. గోదావరి వరదలు పూర్తిగా రైతుల పొలాలను నీటిలో ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు లక్షలలో నష్టం జరిగిందని తమ బృందానికి కన్నీరుతో విన్నవించారని అన్నారు. కుందేటి భద్రమ్మ కృష్ణ దంపతులు పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, ఐదు ఎకరాలలో పత్తి పంట వేశారని, మరో ఎకరంలో వరి నాటు వేసి సాగు చేస్తున్నారని అన్నారు. గోదావరి వరదలకు ఆ పంట పొలాలు పూర్తిగా మునిగిపోవడంతో ఆ దంపతులు కన్నీరు మునీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరపల్లి ఉమా పెంటయ్య దంపతులు మెట్ట భూమి ఐదు ఎకరాలలో పత్తి పంట వేశారు, ఆ పంట పూర్తిగా గోదావరి నీటిలో నిండిపోవడంతో తీరని నష్టం వాటిలిందని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి, రైతాంగానికి మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు బయ్యా రాము, గుంటుక కృష్ణ, ఎస్కే ఆబీదా, కనకం వెంకటేశ్వర్లు, కొమరాజు సత్యనారాయణ, కమటం మరియమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

# బ్లేడ్లు మింగిన ఆటోడ్రైవర్.. ఆపరేషన్ లేకుండా

బయటకు తీసిన గాంధీ ఆసుపత్రి వైద్యులు,




**హైదరాబాద్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** కుటుంబ కలహాలతో 8 షేవింగ్ బ్లేడ్లు మింగిన ఆటో డ్రైవర్ గాంధీ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు చేర్పించారు, గాంధీ ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ లేకుండానే చికిత్స చేయాలని వైద్యుల నిర్ణయం ప్రత్యేక వైద్య ప్రక్రియతో మలం ద్వారా బయటకు వచ్చిన 16 బ్లేడ్ ముక్కలు మూడు రోజుల చికిత్సతో పూర్తిగా బయటికి వచ్చాయి, అనంతరం కోలుకున్న బాధితుడు విజయవంతంగా చికిత్స పూర్తి చేసి గాంధీ ఆసుపత్రి వైద్యులు డిశ్చార్జ్ చేసి పంపించారు, వైద్యులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. కుటుంబ కలహాల కారణంగా క్షణికావేశంలో 8 షేవింగ్ బ్లేడ్లను ముక్కలు చేసి మింగేసిన ఓ వ్యక్తికి ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండానే వైద్యులు తొలగించారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో వైద్యులు తమ నైపుణ్యంతో మూడు రోజుల్లోనే కడుపులోని 16 పదునైన బ్లేడ్ ముక్కలను సురక్షితంగా బయటకు రప్పించారు.మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ఖాజా (37)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16న కుటుంబంలో జరిగిన గొడవతో ఆవేశానికి లోనైన ఖాజా 8 షేవింగ్ బ్లేడ్లను రెండేసి ముక్కలుగా చేసి మింగేశాడు. కాసేపటికే కడుపులో తీవ్రమైన నొప్పి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు

# ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 25న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం...



**భువనగిరి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ఆందోళన కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ, ప్రధాన కార్యదర్శి కాసగోని లలితలు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి మనోహర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల రూపాయల నిర్ణీత వేతనాన్ని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్సీల టార్గెట్లను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్ %శీ% రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, నాయకురాలు పావని, సంధ్య, జయమ్మ, శోభ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు....

# నేడు భారత స్వాతంత్ర సమర యోధుడు రాజు గురు దేవ్ జయంతి

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..







**కామారెడ్డి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ దేవ్ ల తో కలిసి ఆయన చేసిన పోరాటం భారతదేశ చరిత్రలోస్థిరస్థాయిగానిలుస్తుం ది. బ్రిటిష్ వలస రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన మహా విప్లవ వీరుడు లహెూర్ కుట్రలో భగత్ సింగ్ తో పాటు పాల్గొ న్నారు. లాలాజపతి రాయి ని కొట్టిన బ్రిటిష్ అధికారి జాన్ సెంటర్స్ అనే పోలీస్ అధికారి ని హత్యచేయడంలోపాల్గొన్నా రు. ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి దెబ్బతీసింది. తన చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించారు. రాజ్ గురు తన ధైర్యం తన త్యాగం తన వీరత్వంతో యువతకు స్ఫూర్తిగా నిలిచారు. 1931 మార్చి 23 భగత్ సింగ్, సుకుదేవ్ ల తో కలసి లాహెూర్ జైల్ లో ఉరి తీశారు.ఈత్రిమూ ర్తులు షాహిద్ త్రయంగా చరిత్ర లో నిలిచారు.శివరాం హరిబౌ రాజ గురు ఆగస్టు 24 మహారా ష్ట్రలో ని ఖేడ్ గ్రామం లోజన్మిం చారు. చిన్ననాటి నుండే దేశభక్తి భావాలు కలిగి బ్రిటిష్ వారి నుండి దేశానికి విముక్తి కల్పించాలని సంకల్పించారు. రాజ్ గురు హిందుస్థాన్ సోషల్ స్టిక్ రిపబ్లిక్ అసోసియేషన్ చేరి భగత్ సింగ్ విప్లవ కార్యక్ర మాలు అందువల్ల రాజ్ గురు త్యాగాలను గుర్తుచేసుకొని ఆయన కలలోని స్వేచ్ఛ భార త్ ను నిర్మించడాని కి ప్రయ త్నించాలి.

# పిసిసి అధ్యక్షుని జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

టి పి సి సి కార్యదర్శి శ్రీనివాస్ పిలుపు...



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** వరంగల్ జిల్లాలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ నిర్వహించనున్న జనహిత పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు వరంగల్ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, అరే నేను షాప్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి కార్యదర్శి సత్యనారాయణ, దుద్దిల్ల శ్రీను బాబుతో కలిసి ఆయన సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహిత పాదయాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పలాలను నిష్పక్షపాతంగా ప్రజలకు అందిస్తూ, ప్రజలకు చేరువ అవుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.....

# స్తంభాలు వేశారు, తీగలు మరిచారు



**మోటకొండూర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని ఆరెగూడెం గ్రామంలో విద్యుత్ స్తంభాలు నాటి, సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయకుండా, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు ఆరోపించారు. శనివారం నాడు ఆరెగూడెం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజా సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ విషయమై సంబంధిత శాఖ అధికారుల దృష్టిలకు అనేక సార్లు తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని అన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు అధికారులకు, గ్రామ సభలలో విజ్ఞప్తి చేసినప్పటికీ దాదాపు 7, 8 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలకు నేటి వరకు విద్యుత్తు వైర్లు ఏర్పాటు చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల గ్రామంలో ఇటీవల దొంగల భయం ఎక్కువ అయిందని, విద్యుత్ విధి దీపాలు లేక దొంగో, దొరో తెలియక ప్రజలు భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరు రమేష్, నాయకులు నగేష్, శ్రీహరి, నాగరాజు, కాలనీవాసులు కొల్లూరు మహేందర్, పల్లె అంజమ్మ, ఎట్టమ్మ, లక్ష్మి, యాదమ్మ, చందు, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.....

# కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కో-ఆపరేటివ్ బ్యాంకులో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న క్యాదరగల్ల మధు శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి మధు మరణ వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలోని మధు నివాసానికి వెళ్లి, పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కట్టెకుమ్ముల సాగర్ రెడ్డి, గుర్రంకొండ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీ పాల్ రెడ్డి, నాయకులు దశరథ, మాటూరి రవి, నాగరాజు రెడ్డి, సర్ లు పాల్గొన్నారు....

# శీర్షిక వినాయక చవితి



**ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** నలుగుపిండి నుండి పార్వతిఅమ్మ ఊపిరి పోయగ అవతరించినావు తల్లి మాటను శిరసావహించి మహాదేవుడుని ఎదిరించినావు పల్లె పట్నం జనులంద నిను కొనియాడుతూ స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు దివి నుండి బువికి రావయ్య ఓ గౌరీ తనయాపూలు మామిడి తోరణాలతో అలంకరించి కుడుములు ఉండ్రాళ్ళు నైవేద్యముగా పెట్టామయ్యా రావయ్య ఓ గణపయ్య విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యా భక్తి శ్రద్ధ లతో చేసిన పూజలు అందుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి నియ్యవయ్య తల్లిదండ్రుల కంటే మించిన పుణ్యక్షేత్రాలు ఏమీ లేవు అని భావించి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసిగణనాథుడవయినావుజి కుంజరము వక్త్రము తెచ్చి పెట్టగ నీవు గజాననుడవయినావు మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ఆదిపూజ్యుడికి అభివందనం పార్వతీనందనుడికి ప్రియవందనం చేస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు రచన శ్రీమతి మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# యాళ్ల ఏసు అత్తయ్య ని పరామర్శించిన మురళిరాజు



**ప్రత్తిపాడు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన యాళ్ల ఏసు అత్తయ్య ఇటీవల అనారోగ్య కారణం గా కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో జాయిన్ అవ్వరు వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ ను సంప్రదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి ప్రెసిడెంట్ చౌదరి ఘనంగా పుట్టినరోజు వేడుకలు.



**కాకినాడ జిల్లా ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో టిడిపి ప్రెసిడెంట్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కేవీవి చౌదరి పుట్టినరోజు వేడుకలు గ్రామ ప్రజలు మధ్య మేళతాండాలతో కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ ఈ గ్రామానికి మంచి అభివృద్ధి చేస్తానని ఎవరికి ఏ ఆపద వచ్చినా సరే ఏ సమస్య వచ్చినా సరే ముందుగా నేను ఉంటానని అలాగే రోడ్లు మరియు డ్రైనేజీలు సంబంధించిన ఈ సమస్య ఉన్న సరే తక్షణమే పరిష్కరిస్తానని చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివ గోవిందు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు కారుకొండ శీను, కురుకూరి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టు అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ నక్క వెంకటేష్, నక్క శీను, కందుల భద్ర రావు, కందుల లోవ గంగాధర, కందుల సురేష్, రొంగల శ్రీను, అద్దంకి రాంబాబు, మేడిశెట్టి నాగు, నీలం చిన్న, దారబల్ల అబ్బు , దార బల్ల పోలరాజు, గుమ్మడి గంగాధర, సిద్ధబత్తుల ఏసు, సిద్ధ బత్తుల ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

చెట్లను నాటదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

Dlpo తిమ్మక్క మరియు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ




**ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు ఉదయం వన్ డిగ్రీ గ్రామపంచాయతీ పరిధిలో డిఎల్పిఓ అధికారి శ్రీమతి తిమ్మక్క మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి గుడిసె ఆదే కృష్ణమ్మ పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం మరియు జట్టను నాటి పర్యావరణానికి తోడ్పడుదాం అనే నినాదాలతో మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. హాస్టల్ విద్యార్థులకు చేతులను పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలని చెప్పి ఏఎన్ఎం గారు వివరించారు మరియు హాస్టల్లోనే చెట్లను నాటి పర్యావరణ పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీపీ మురళి , శ్రీనివాస్ చౌదరి అనిమిరెడ్డి బాబురావు నాగన్న దేవేంద్ర జనసేన నాయకులు ప్రకష్ మరియు విద్యార్థులు ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు శానిటేషన్ వర్కర్లు పంచాయితీ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

# వికలాంగుల హక్కుల పోరాట సమితి



**యర్రగొండపాలెం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో నియోజక వర్గం లోని రీ అసిస్స్ మెంట్ లో తొలగించిన అర్హత పెన్షన్ లను పునరుద్ధరించాలని, అలాగే పోలియో మహమ్మారి వ్యాధి వలన వికలత్వం పొందిన వారికి , పుట్టుక తో వికాలత్వం పొందిన వారికి సదరం సర్టిఫికెట్స్ లో వైకల్య శాతం తగ్గించిన దాని పై వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద ప్యాలంకయ్య, నియోజక వర్గ ప్రధాన కార్య దర్శి కనమాల కోటేశ్వర రావు, సీనియర్ నాయకులు చెదురి సుధాకర్,డి పరంజ్యోతి, ఎం సుబ్బయ్య, సిహెచ్ పోలయ్య లతో పాటు తదితర వికలాంగులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న

నాతవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో నెలలో మూడో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల చెత్తాచెదారాన్ని పూడ్చి శుభ్రం చేయడం జరిగింది అంతేకాకుండా స్టేషన్ చుట్టూ పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎంపీడీవో మెహబూబ్ సుభాని



**చెరుకుపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** స్వతంత్ర యోధుడుటంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం చిరస్మరణీయం అని భావి తరాలకు ఆదర్శం అని మెహబూబ్ సుభాని అన్నారు. శనివారం టంగుటూరి ప్రశాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్ధ జీవితం భావితరాలకు ఆదర్శమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేశారన్నారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్ ని పునర్ నిర్మించి రైతులను ఆదుకున్న మహానుభావులని ప్రకాశం పంతులు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ గ్రీవెన్స్ డే కి ముఖ్యఅతిథిగా సొసైటీ చైర్మన్

మెట్ట ప్రాంత రైతుల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే చక్కటి అవకాశం..

భీమవరం సొసైటీ చైర్మన్ ఎర్రమళ్ళ చిన్నారెడ్డి




**మర్రిపాడు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మర్రిపాడు మండల కేంద్రంలో గురువారం నాడు ఆత్మకూర్ ఆర్డీవో అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన స్పెషల్ గ్రీవెన్స్ డేకి ఆర్డిఓ ఆహ్వానం మేరకు భీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులకున్న రెవిన్యూ సమస్యలకు పరిష్కార చూపే దిశగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు రెవవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతులయొక్క సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకొని వారి వారి యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన.



**జి.మాడుగుల, ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈరోజు అలగం గ్రామం, అన్నవరం పంచాయతీ, జి.మాడుగుల మండలం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్ర వానవాసి కళ్యాణ్ ఆశ్రమం ద్వారా ఉచిత వైద్య శిభిరం జరిగింది,, ఈ శిభిరంలో జి,మాడుగుల పి, ఎచ్ సి సిబ్బంది పాల్గొన్నారు, ఈ శిభిరంలో మగ పేషెంట్లు 39, ఆడ పేషెంట్లు 56, మొత్తం కలిపి 95 మంది లో 4 గురు గర్భవతులు లకు మందులు ఇవ్వడమైనది, ఈ క్యాంపు సందర్భంగా %ంతీ%. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యానికి మంచిదన్నారు,కోళ్ళు, మేకలు, మన ఇళ్లల్లో పెంచుకొన్నావే తింటే మన ఆరోగ్యానికి మంచిదన్నారు, చిన్నపిల్లలుకి బాల్యమునుండే సంస్కారం నేర్పించి, బయటకు వెళ్ళేటప్పుడు అమ్మ, నాన్న కాళ్ళు కి నమస్కరించి వెళ్తే మంచిదని చెప్పాలన్నారు, ఎక్యాంపులో, గ్రామస్తులలో మంచి స్పందన వచ్చింది.

## డీఎస్సీలో స్టేట్ ర్యాంకులో మెరిసిన కంటారం యువకులు




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఉఫాధ్యాయులుగా మేం సైతం సాధిస్తమంటూ ప్రతిన బూనిన మారుమూల గ్రామాల్లో ఇద్దరు యువకులు ఏకంగా స్టేట్ ర్యాంక్ లు పొంది గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందనలు పొంది గ్రామానికి మంచి పేరు తెచ్చారని కొనియాడుతున్నారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం లో మారుమూల నున్న కంతరం గ్రామానికి చెందిన అనిమిరెడ్డి సూర్య శివకిరణ్ కుమార్ 118ర్యాంక్ సాధించగా, అదే గ్రామానికి చెందిన బొడ్డు శివ 122ర్యాంక్ తో డి ఎస్ సి ఫలితాల్లో విజయం సాధించారు. ఒకే గ్రామంలో ఇద్దరు స్టేట్ ర్యాంక్ లు సాధించిన సమాచారం తెలిసిన గ్రామస్తులు, వారి తల్లిదండ్రులతో పాటు జనసేన పార్టీ పంచాయితీ అధ్యక్షులు గంటా శివాజీ, పెద్దలు , మహిళలు వారికి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. మారుమూల నున్న పాఠశాలలోనే చదివి ఉఫాధ్యయులుగా ఉద్యోగం పొందిన ఇద్దరినీ ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ కార్యాచరణ తో గ్రామ విధ్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసు రాజు మృతి తనను ఎంతో బాధించింది బొల్లినేని

### శ్రీనివాసు రాజు మృతి టిడిపి కి తీరని లోటు



**ఉదయగిరి. ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి మండలం గంగులవారి చెరువుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసు రాజు హార్ట్అటాక్‌తో కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కప్పా శ్రీనివాసు రాజు సర్పంచిగా ఉన్న సమయంలో గంగులవారి చెరువుపల్లి పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. పార్టీకి ఆయన మృతి తీరని లోటు అని, ఈ వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాసు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## మూల్యగూడ సమీపంలో లో వాహనాల తనిఖీ

### అనంతగిరి ఎస్సై డి. శ్రీనివాసరావు



**అనంతగిరి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ములియగూడ పెట్రోల్ బంక్ వద్ద అరకు ఘాటి రోడ్డు నుండి వెళు‌న్న వాహనాలను అనంతగిరి ఎస్సై డి శ్రీనివాసరావు వారి సిబ్బందితో రోడ్డులో రాకపోకల వాహనాలను తనిఖీ నిర్వహణ చేయడం జరిగింది, ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని ఆయన వాహనాల దారులకు చెప్పడం జరిగింది ఎలిమెంట్ లేని వాడికి కేసులు బుక్ చేయడం జరిగింది, అలాగే కారు సీట్ బెల్ట్ వేయలేని వాహనదారులకు తప్పనిసరిగా బెల్టు సీటు వేసుకోవాలని వివరించడం జరిగింది, లేనివాడికి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి శ్రీనివాసరావు వాహనదారులకు వివరిస్తూ వారి సిబ్బందితో తనిఖీ నిర్వహించడం జరిగింది.

## డిగ్రీ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

### ప్రిన్సిపల్ కే సుధా



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** దేశ స్వాతంత్రం కోరకు తన దైన శైలిలో పోరాడి దేశభక్తి, ప్రజాసేవలకు చేసిన కృషి మరువలేనిదని కళాశాల ప్రిన్సిపాల్ కె. సుధా అన్నారు. కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిజాయితీకి ప్రతీక గా ఆంధ్రకేసరి గా గుర్తించడం వెనుక ఉన్న చారిత్రిక అంశాలను విధ్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగ అధ్యాపకులు భువనేశ్వరి దేవి సమన్వయం చేశారు.ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బృందం తెలుగు అధ్యాపకులు, మహాలక్ష్మి, మంగమ్మ, విద్య, కృష్ణ, శ్రీనివాసరావు, పుష్ప, పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని ఘనంగా సత్కరించిన వెంగయమ్మపురం టిడిపి నాయకులు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట మండలం వెంగయమ్మపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన జీను మణిబాబు నాయకత్వంలో పనిచేసే మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంక మోగించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఈ విజయ లను అంకితం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లెపు అన్నవరం, అప్పాన వీరబాబు, చరకాని సుబ్బారావు, దశరథ బాబ్జి, దశరథ రాంబాబు, మరిసే నాగేశ్వరరావు, సియాధుల శ్రీను, దశరథ శ్రీను, దశరథ చిన్న శీను, వల్లపు వీరా అప్పన్న, చేరకాని చక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని ఘనంగా సత్కరించిన శుభాకాంక్షలు తెలియజేసిన రైతు కూలీ సంఘం పల్లపు వీధి




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబునిజగ్గంపేట పల్లపు వీధి రైతు కూలీ సంఘం అధ్యక్షులు బండారు నాని ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా బండారు నాని మాట్లాడుతూ మా అభిమాన యువ నాయకులు జీను మణిబాబు జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయన మర్యాదపరంగా కలిసి సత్కరించామని ఆయన నాయకత్వంలో పనిచేసే మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందవలసిన సంక్షేమ కార్యక్రమాలు అందించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు సత్తిబాబు, సుంకర పాపారావు, గునుకుల బాలాజీ, నున్నం గోవిందు, డెక్క శ్రీను, కొల్లు అప్పారావు, డెక్కా సత్తిబాబు, సుంకర శ్రీను, మాసవరపు కృష్ణ, డెక్క కృష్ణ, డెక్క రాంబాబు, కాసా సత్తిబాబు, పి శివ, రాహుల్, వే న్నపు రాజు, ఆదిమూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### అల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు విమర్శ









**కొయ్యూరు అల్లూరు జిల్లా ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం సింగవరం జెడ్పి గెస్ట్ హౌస్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పై సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మత్యరాస విశ్వేశ్వర రాజు ప్రసంగిస్తూ ఎన్నికల ముందు గద్దెనెక్కేందుకు కూటమి ప్రభుత్వం అమలు కాని హామీలు గుప్పించి ప్రజలను నేడు నట్టేట ముంచిందని విమర్శించారు మహిళలకు నెలకు 18 00 రూపాయలు ఇస్తామని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు పంపిణీ చేస్తామని, అన్నదాత సుఖీభవ పథకం లో రైతులందరికీ నిధులు జమ చేస్తామని అదేవిధంగా నిరుద్యోగం యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించి ఏ ఒక్కరికి పూర్తిస్థాయిలో అందివ్వలేదని విమర్శించారు. ప్రజలందరికీ సేవలు పూర్తిస్థాయిలో అందాలైన సంకల్పంతో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు . అదేవిధంగా ముఖ్యంగా వికలాంగులు 75 రూపాయలు పెన్షన్ నుండి 6000 రూపాయలు పెన్షన్ వరకు లబ్ధి పొందిన లబ్దిదారులను నిబంధనల పేరుతో తొలగించడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలు చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించారని కానీ నేడు కొందరికి మాత్రమే పథకాలు తూతూ మంత్రంగా అందుతున్నాయని విమర్శించారు. వీటన్నిటిపై గ్రామ స్థాయి వరకు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వైసిపి పార్టీ అనుబంధ సంఘాలను గ్రామస్థాయిలో నియమించాలని మండల కమిటీకి సూచించారు. మండలంలో ఉన్న వైసిపి కుటుంబ సభ్యులంద ఒకే తాటిపై నడిచి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇకపై నెలలో రెండుసార్లు మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తలకు కానీ ప్రజలకు కానీ ఎటువంటి సమస్య ఏర్పడిన తన నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య, జీకే వీధి మండల పార్టీ అధ్యక్షుడు గిరిప్రసాద్, రాష్ట్రగిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అచ్యుత్,. అల్లూరు జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి పొట్టిక పోతురాజు, మండల పంచాయతీల సంఘం అధ్యక్షుడు ముసలి నాయుడు, పీసా కమిటీ కార్యదర్శి గోకిరి చెన్నారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, అల్లూరు జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు వనగల వెంకటేశ్వర్లు సర్పంచ్లు ఎంపీటీసీలు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు..

### సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ ఘన నివాళి..



**దేవనకొండ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అగ్రనేత, పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మృతి పార్టీకి తీరని లోటని మండల సిపిఐ నేతలు రామాంజి, భాస్కర్, భాష లు తెలిపారు. శనివారం దేవనకొండ సిపిఐ కార్యాలయం నందు సిపిఐ అగ్రనేత స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి యువజన సంఘం నాయకులు మనోజ్ అధ్యక్షతన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం, అభివృద్ధి కోసం సురవరం గారు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందిన అణగారిన వర్గాల గొంతుకై పార్లమెంటులో తన గళం వినిపించారని తెలిపారు. కర్నూలు జిల్లా రాజకీయాలలో సురవరం గారి పాత్రను గుర్తు చేసుకున్నారు. శ్రామిక, కార్మిక,రైతు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ప్రజా గొంతుకై అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సురవరం కే దక్కిందన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం పార్టీ కార్యకర్తలను తీవ్రంగా కలచివేసిందన్నారు. సుధాకర్ రెడ్డి గారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు వీరంజి, రఫీ, కృష్ణ, కోదండ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఎఫ్ ఆర్ హై స్కూల్ ఆర్థిక సహాయం



**దేవనకొండ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన దేవనకొండలో పేద కుటుంబం లోపుట్టి ఉన్నత స్థాయి చదువులు చదువుతున్న పేద విద్యార్థులకు ఎఫ్ఆర్ హై స్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం అందించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు బి ఉచ్చిరప్ప, కరస్పాండెంట్ పి. రఘునాథ్ తెలిపారు. దేవనకొండకు చెందిన మల్లికార్జున కుమారుడు రిషికేష్ ఆర్డిటి ఆర్థిక సహాయంతో ఇంటర్మీడియట్ చైతన్య కళాశాలలో చదివాడని.ఈ అబ్బాయి ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించటం వల్ల విజయవాడలో గల విట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రీ సీట్ వచ్చిందని వారు చెప్పారు. ఫ్రీ సీటు సాధించిన బిల్లేకల్ రిషికేష్ కు ఎఫ్ఆర్ హై స్కూల్ యాజమాన్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వారు తెలిపారు. అలాగే పరశురాం కుమార్తె బయనే పూజిత ఏ జీ, బీ ఎస్ సి లో సీటు సాధించిందని వారు తెలిపారు. ఈ అమ్మాయి పూజిత కూడా ఎఫ్ ఆర్ హై స్కూల్ యాజమాన్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు ఈ విద్యార్థులను పాఠశాల అభిమానం అభినందనలు తెలిపినట్లు వారు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదివే విద్యార్థులకు ఎస్ ఆర్ హై స్కూల్ యాజమాన్యం ఆర్థిక సాయం అందించడానికి ఇప్పుడు ముందుంటుందని వారు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి డిమాండ్...



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గరుస్తున్న నేటి వరకు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రమోహన్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి నాటిక ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవీకాలం ముగిసింది అని చెప్పారు. 2024 జూన్ మాసంలో మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగిసిన నేటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం వలన, గ్రామాలలో అభివృద్ధి కొంటుపడిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ ల పేరుతో 420, 66 పథకాల హామీలతో కాలయాపన చేశారు తప్ప ప్రజలకు వరుగబెట్టింది ఏమీ లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన షారాజీపేటలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని జోష్యం చెప్పారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కురిపించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు....

## సీజనల్ వ్యాధుల నివారణ కోసం పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ కార్మికులు



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో విష జ్వరాలు ఇల్లే ప్రమాదం ఉన్నందున ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. తమ ప్రదేశాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ మున్సిపల్ కార్పొరేషన్ సహకరించాలని కోరారు....

# ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై మారణకాండను నిలిపివేయాలి

### ఆదివాసులపై కాల్పుల విరమణను మించుకోవాలి....

### ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ రామచంద్రయ్య డిమాండ్....




**భువనగిరి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసీలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న వరంగల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి బహిరంగ సభ గోడ ప్రతులను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అడవి, సహజ సంపదలను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. అడవుల నుండి ఆదివాసీలను దూరం చేసేందుకు ఆపరేషన్ పేరుతో హత్యాకాండలకు పాల్పడుతుందని అన్నారు. కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేస్తూ నేడు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కును పాలక ప్రభుత్వాలు పూర్తిగా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా దట్టమైన అడవులు, కొండలలో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం నేడు ధ్వంసం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో, దుర్మార్గమైన జీవనాన్ని ఆదివాసీలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు జీవించే హక్కును పాలక ప్రభుత్వాలు నిరంతరాయంగా వేటాడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్న జీవించే హక్కును కూడా కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ పేరుతో పూర్తిగా అణచివేతకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ సంస్థలకు అడవి సంపదను దోచిపెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో కుట్రలు చేస్తూ, అత్యాకాండను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనం నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయ వాదులు, ప్రజా సంఘాల నేతలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నరసింహ, దయ్యాల నరసింహ, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కల్లూరి నాగమణి, మైసయ్య, వెంకటేష్, ఎల్లయ్య, యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు....

## విశ్వ సాహితీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రముఖ రచయిత జెట్టబోయిన శ్రీకాంత్...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** సాహిత్య, సాంస్కృతిక, సేవా సంస్థ అయిన విశ్వ సాహితీ కళావేదిక కు తెలంగాణ రాష్ట్ర అధ్యకులుగా జెట్టబోయిన శ్రీకాంత్ గారిని సంస్థ చైర్మన్ కొల్లి రమావతి గారు గురువారం 21 ఆగస్ట్ రోజున నియమించడం జరిగింది. కవితాశ్వమేధం పుస్తక రచయిత జాతీయవాది శ జెట్టబోయిన శ్రీకాంత్ ని తెలుగు గజల్ గాయకుడు, నటుడు, ఉద్యమకర్త 125 ప్రపంచ భాషలలో గజల్స్ పాడటం ద్వారా మూడు గిన్నీస్ ప్రపంచ రికార్డులు సాధించిన గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానించి రమావతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ నెల 17 వ తారీఖున ఆవిర్భవించిన నూతన సాహిత్య, సాంస్కృతిక, సేవా సంస్థ అయిన విశ్వ సాహితీ కళా వేదిక తెలుగు బాషా సంరక్షణ, సాహితీ విలువల సంస్థాపన ద్యేయంగా పనిచేస్తుందని కవులకు రచయితలకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని శ్రీకాంత్ తెలిపారు. శ్రీకాంత్ అనేక పాటలు, కవితలు, పద్యాలు, ప్రేరణ నిచ్చే రచనలు ఎన్నో రాశారు. ముఖ్యంగా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదికకు శివశక్తి పవర్ఫుల్ సాంగ్ ఆన్ హిందూయిజం అనే భరతనాట్యానికి అనుగుణంగా గేయాన్ని రాయడంతో పాటు విశ్వహిందూ పరిషత్ కొరకు కాషాయపు కాంతికై సిద్ధమవ్వు హిందువా అంటూ అద్భుతమైన పాటలు రచించారు. శ్రీకాంత్ సడలని సంకల్ప భలం, ఊహల ప్రతినిధి, తంగేడు పువ్వు, ఆకలి, ఎవరు నీవు, మూఢ నమ్మకాలు, లేత శ్రామికుడు, కంటి రెప్పలు, కాటేసే కాలం, నా నేటి తెలంగాణ, యుద్ధ నౌకలు, వెంటాడే జ్ఞాపకాలు, నాన్న, ఇంకెన్ని రోజులు, మాంగల్యబంధం, మత సామరస్యం, రైతుల ఆకలి కేకలు, సెల్యూట్ టు డాక్టర్స్, అమ్మకి ఆసరా, నవయుగ నారి, పేదోడి ప్రశ్న, ఆత్మహత్యలెందుకు, జర్రంత ఆలోచించు, తెలుగు వెలుగు, మహా భారతం వంటి అద్భుతమైన కవితలు రాసి ప్రముఖులచే ప్రశంసలు పొందారు. సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ద్వారా సమాజం లోని మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ కేవలం కవిత్వమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పాటలు పాడడం, చిత్రలేఖనం లో కూడా ప్రావీణ్యం సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు. త్వరలో నాస్తికత్వమే నరరూప రాక్షసత్వం మరియు హైందవ సింధూరం అనే మరో రెండు పుస్తకాలు ఆవిష్కరించబోతున్నారని తెలిపారు.

అఖండ భూమి



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్







**అనకాపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మన చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగ ఉంచడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు.ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వచ్ఛందంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగిస్తూ సిబ్బందికి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని తీసుకోవడం ద్వారా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై అవగాహన కల్పిస్తున్నమన్నారు అందులో భాగంగా ఈ ఆగష్టు నెల "వర్షా కాలం పరిశుభ్రత" నివాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన నివారణా చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులు%ఽ%వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రత తోపాటు సామాజిక పరిశుభ్రత కూడా చాలా అవసరమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేసి స్వచ్ఛగ్రామాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫాగింగ్ మిషన్లను వినియోగించడంపై ప్రతీ గ్రామ పంచాయితీలో శిక్షణ ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు. స్వర్ణంధ్ర- స్వచ్ఛాంధ్ర సాధనకు కలిసికట్టుగా కృషి చేస్తామని అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన, భూ పరిపాలన విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు



**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని నది తీరంలో గల అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మట్టి వినాయకుని భక్తులకు పంపిణీ




**అనకాపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో తుమ్మపాల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మట్టి విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాదా రత్నాకర్ మాట్లాడుతూ ప్రజలందరూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రకృతి సిద్ధంగా జరుపుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వంటి పదార్థాలను వాడకుండా సాంప్రదాయ పద్ధతిలో ప్రకృతి సంబంధ వస్తువులతోనే వినాయక చవితి వేడుకను చేసుకోవాలని అన్నారు. ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో నిబద్ధకం చేసినప్పుడు అవి విషపూరితమైన రసాయనాలను విడుదల చేస్తాయని అవి నీటిలో జీవించే జీవులకు హాని కలిగిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి వాటిని ఒక కుండీలో నిమజ్జనం చేసి దానిలో మొక్క నాటే సాంప్రదాయాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. తద్వారా ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ అందుతాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు బొద్దపాటి చిన్న రాజారావు, కర్రి బాబి, నడిపెల్లి బోసు బాబు, పెంటకోట వేగులమ్మ నాయుడు, ఆదారి నాగరాజు, ముత్తుత్తి మహేష్, కోసూరి వెంకటేష్, కొత్తపల్లి చిరంజీవి, ఆదారి నాగరాజు, కరణం సోమనాయుడు, ముత్త నూక నాయుడు, అనపరెడ్డి సాగర్, బొద్దపాటి గంగా శ్రీనివాసరావు, కొణతాల జగదీష్, వెలగా బుజ్జి,జెర్రిపోతుల ధర్మారావు, పోలిన సత్యారావు, ఉంగ్రాల కన్నరావు, నాదవరపు కుమార్, మొల్లి రమణబాబు, కోడి నాగేశ్వరరావు, కోటిపల్లి శ్రీను, యండపల్లి బ్రహ్మాజీ, కంచరపు రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రజలను అనాధిక సమస్యలు కాపాడాలి. మెరుగైన వైద్య సేవలు అందించాలి రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నా ఉమ్మడి కర్నూలు జిల్లా వై ఆశీర్వాదం



**సుండి పెంట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** సుండి పెంట గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక శ్రీశైలం మండల తాసిల్దార్ శ్రీను వాసులకి స్టేట్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా ట%ఖజ×%ఊ. వై ఆశీర్వాదం. వినతి పత్రం ఆయనతో మాట్లాడుతూ.భారీగా వర్షాలు కురవడంతో రాష్ట్రవ్యాప్తంగా. మలేరియా టైఫా దుజ్వరాలతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానమైన కారణం. రోడ్లు గుంతలు పడటం వల్ల భారీగా వర్షం నీళ్ల నిలవడం వల్ల విపరీతంగా చెట్లు పెరగడం అపరి శుభ్రతలో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు చెంచు గిరిజన గూడాలలో వారి ఇల్లు వద్ద చెట్లు పెరిగి. దోమలకునిలయమై. వర్షపు నీరు ఉండటం వలన వారి సర ప్రాంతాలలో దుర్వాసనగా ఉండి చెంచులు గుడాల్లో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని. అయితే తాత్కా లింగంగా వైద్య ఆరోగ్యశాఖ వారు కాంట్రాక్టు ఇచ్చి తాత్కాలికంగా ఈగలమందు చల్లించడం, అబేట్ ఆయిల్ వేయాలి. దోమలు ఈగలు నివారణ చేయబడతాయి అందుకు భిన్నంగా అధికారులు సున్ని పెంటలో కొంతమేర మాత్రమే ఈగల మందు చల్లి అనారోగ్య సమస్యలు ప్రధానంగా కృష్ణ నదికి భారీగా వరదలు రావడంతో మట్టి నీరు రావడం జరిగింది జరుగుతుందిఅయితే ఈ నీటిని పరిశుభ్రం చేయకుండా అలాగే నీటి సరఫరా చేస్తుండటంతో శ్రీశైలం లింగాల గట్టు ప్రాంతాలలో టైఫాయిడ్ జ్వరాలు మలేరియా జ్వరాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి, సకాలంలో స్పందించి ఫిల్టర్స్ హౌస్ నందు బ్లీచింగ్ పౌడర్, ఆలం, పటిక వేసి నీటిని పరిశుభ్రంగా కాలనీ వాసులకు నీటి సరఫరా చేయాలని మలేరియా నమూనాలకి సేకరించేందుకు ప్రభుత్వం అన్ని ప్రాంతాలలో చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేయాలి. అయితే ఇప్పుడు కనీసం మలేరియా టాబ్లెట్లు ఇచ్చేవారు కూడా కరువయ్యారు ఇదే పరిస్థితి అన్ని చెంచు గిరిజన గుడాల్లో ఉన్నదని జిల్లా కలెక్టర్లు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు ప్రజల విష జ్వరాల నుండి కాపాడేందుకు అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు అందించేలా చూడాలని ఆరోగ్యాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మండల తాసిల్దార్ ను కలవడం అయినది ఆయనను కలిసిన వారిలో స్థానిక నాయకులు వై శీను మల్లికార్జున. వై సల్మాన్ పాపయ్య. ఉప్పలకొండ నాగ మల్లికార్జున ఎస్.కె.బాబు సుమత్. వెంకటేశ్వర్లు. నాగూర్ వలి.. రసూ.పుల్లయ్య.ఎల్లప్ప.నాగరాజు. శ్రీ భ్రమరాంబ. దాసరి అంకన్న. కే వెంకటేశం. గోపాల్ నాయక్. దామోదర్ రెడ్డి. మల్లేష్.తదితరులు పాల్గొన్నారు

# తొలితరం కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి విప్లవజోహార్లు తెలియజేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. మాజీజాతీయ ప్రధాన కార్యదర్శి.సురవరం సుధాకర్ రెడ్డి. కి విప్లవ జోహార్లు




**సున్నిపెంట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం లో. %ఖజ% కార్యాలయంలో కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం తెలియజేస్తూ భారతదేశం విప్లవం పీడిత ప్రజల విముక్తి కోసం సుదీర్ఘంగా విద్యార్థి దశ నుండి అనేక సమస్యలపై ప్రజల హక్కులపై పోరాటం చేస్తూ ప్రజల్లోకి చైతన్యాన్ని తీసుకొచ్చిన. వందల వేల మందిని విప్లవ రాజకీయాల వైపు. విద్యార్థులను కార్మికులను. పీడిత ప్రజల్ని. చైతన్యాన్ని చూపినటువంటి. కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు అని. ఎంతోమంది మహనీయులు భారతదేశ ప్రజల కోసం తమ విలువైన ప్రాణాలను పొలంగా పెట్టి పోరాటం చేస్తున్నారని వివిధ ప్రజల కోసం ఎంతోమంది అమరులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తరిమెల నాగిరెడ్డి. నీలం రామచంద్రయ్య. పుచ్చలపల్లి సుందరయ్య. అనేకమంది మహనీయుల బాటల్లో వారితో పాటు పనిచేసిన కామెడీ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం వార్త ప్రజలకు తీరని లోటు అని ఆయనకు సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా టి యు సి ఐ. కార్మిక గిరిజన సంఘాలు ఉమ్మడి కర్నూలు జిల్లా కమిటీ విప్లవ జోహార్లు తెలియజేయడమైనది

# ఆడండి.. పోరాడండి.. గెలవండి

- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఈషా ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు.
- మహా శివరాత్రి సందర్భంగా భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న ఘనత ఈషా ఫౌండేషన్ వారిదే.
- సామాజిక, ధార్మిక రంగాలలలో ఈషా ఫౌండేషన్ కృషి అభినందనీయం.
- కోయంబత్తూరులో జరిగే ఫైనల్స్ లో కోవూరు నియోజకవర్గ క్రీడాకారులు విజయ పతాకం ఎగుర వేయాలి.
- ఈషా ఫౌండేషన్ రూరల్ ప్రీమియర్ లీగ్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.




**బుచ్చిరెడ్డిపాలెం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా రంగాలలో ఈషా ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ప్రశంసించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని డి ఎల్ ఎన్ ఆర్ హైస్కూల్ గౌండ్స్ లో ఈషా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం పేరుతా నిర్వహిస్తున్న "వాలి బాల్" "త్రో బాల్" జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈషా ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. రెండు రోజుల పాటు జరిగే "వాలి బాల్" "త్రో బాల్" జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ పోటీలలో జిల్లా నలు మూలల నుంచి దాదాపు 40 జట్లు పాల్గొంటున్నాయన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సెప్టెంబర్ 21 న కోయంబత్తూరులో జరిగే ఫైనల్స్ లో విజయ పతాకం ఎగుర వేయాలని క్రీడాకారులకు ఆశీస్సులు అందచేశారు. యోగా, ధ్యానం లాంటి సాంప్రదాయ సదాచారాలకు ప్రపంచ ప్రాచుర్యం కల్పించడంతో పాటు దేశీయ క్రీడా, వైద్య మరియు వ్యవసాయ రంగాలలో సేవలందిస్తున్న ఈషా ఫౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. ఏటా శివరాత్రి సందర్భంగా కోయంబత్తూరులో నిర్వహించే జాగరణ వేడుకలు భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. సమాజాన్ని సన్మార్గాన్ని బోధించే సద్గురు జగ్గీ వాసుదేవన్ బోధనలు నిరాశ, నిస్పృహలో వున్న వారికి ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. సామాజిక చైతన్యానికి ప్రేరణ కల్గించే సద్గురు బోధనలు యువత సన్మార్గంలో నడిచేందుకు దోహద పడుతాయన్నారు. సద్గురు బోధనలతో తాను సైతం స్వాంతన పొందుతానన్నారు, ఆడండి పోరాడండి గెలవండి ఓటమిలో సైతం విజయాన్ని ఆస్వాదించండి అంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. గెలవాలన్న ధృడ సంకల్పమే విజయం వైపు నడిపిస్తుందన్నారు. యువత జీవితంలో నైరాశ్యాన్ని వీడి విజయం వైపు అడుగులు వేయాలని హితోపదేశం చేశారు. ప్రపంచంలో పరిష్కారం లేని సమస్య అంటూ లేదని ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని విజయానికి కావాల్సింది కృషి పట్టుదల మాత్రమేనన్న సందేశాన్ని యిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, టిడిపి మండల అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, టిడిపి నాయకులు టంగుటూరు మల్లారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జిలు పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆలయ కమిటిలో ప్రాతినిధ్యం ఆధ్యాత్మిక సేవ చేసుకునే సువర్ణ అవకాశం



**విడవలూరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అలఘునాధ స్వామి ఆలయ కమిటి నిర్వాహకులను కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలోని అలఘునాధ స్వామి ఆలయ కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో నూతనంగా ఏర్పడ్డ ఆలయ కమిటి ఛైర్మన్ గా ఉచ్చూరు సుదీప్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ చైర్మన్ అనేది ఒక పదవి కాదని స్వామి వారి సన్నిధిలో సేవ చేసే అవకాశమన్నారు. 750 సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగి చోళ రాజులు నిర్మించిన అలఘునాధ స్వామి ఆలయ విశిష్టతను కాపాడాలని కోరారు. ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా ఆమె సూచించారు. ఆలయ కమిటి మరియు గ్రామస్థుల సమిష్టి కృషితో అలఘునాధ స్వామి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, నీటిసంఘం ఛైర్మెన్ పాశం శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి లతో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్.!







## టోర్నమెంట్లో విన్నర్ ఫీర్లెస్స్ ఫాల్ కాన్స్.

**శ్రీశైలం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం పట్టణంలో స్పోర్ట్స్ సంబరాలుశనివారం ఘనంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్లో విన్నర్స్ గా ఫీర్లెస్స్ ఫాల్ కాన్స్ గెలుపొందారు రన్నర్స్ గా ఎస్. బి.ఎం. ఎస్ జట్టులు గెలుపొందాయి. బుడ్డా వెంగళ రెడ్డి గారి జ్ఞాపకార్థం, అన్నదానం భద్రయ్య స్వామి గారి జ్ఞాపకార్థంగా భారీ స్థాయిలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముఖ్య అతిథుల మధ్యలో ముగిశాయి. ఈ టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్గా బొబ్బిటీ ఎల్లా శేఖర్ రెడ్డి ప్రథమ బహుమతి 50 ,వేల రూపాయల నగదు టోర్నీ, రెండవ బహుమతి 25 వేల, రూపాయల నగదు టోర్నీ స్పాన్సర్ చేశారు. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి శ్రీశైలం వన్ టౌన్ సీఐ జి. వరప్రసాద్ రావు స్థానిక కూటమి నాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఉమామహేశ్వర్ సింగ్, జనసేన నాయకుడు అశోక్, మొదటి బహుమతిని, రెండవ బహుమతిని, గెలుపొందిన జట్టులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక యువకులు టోర్నమెంట్లో ఎరుజట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నీ ఆర్గనైజర్ బాబురావు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో అనుబంధం, స్నేహభావన పెంపొందుతుంది.గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతుల్ని వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ టోర్నమెంట నిర్వహించామని తెలిపారు. టోర్నమెంట్లో శ్రీశైలం పరిసర ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల నుండి జట్లు పాల్గొన్న అని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ బహుమతులు, ట్రోఫీలు అందజేశామని నిర్వాహకులు తెలిపారు.టోర్నమెంట్ ముగింపు వేడుకకు రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొనడం పట్ల ఎంతో సంతోషాన్ని యువతలో అ నింపాయని తెలియజేశారు.

# గొలుగొండ ఎంపీడీఓ కార్యాలయం మరమ్మత్తుల్లో నాసిరకం -ఎంపీడీఓ పర్యవేక్షణ లోపంపై ప్రజల ఆగ్రహం







**గొలుగొండ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ) శిథిలావస్థకు చేరుకోవడంతో, దాని మరమ్మత్తుల కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ప్రభుత్వం సుమారు 11.5 లక్షల రూపాయలు మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్లో కృష్ణాదేవిపేటకు చెందిన ఒక కాంట్రాక్టర్కు ఈ పనులు అప్పగించగా, కార్యాలయాన్ని ఖాళీ చేసి, సమీపంలోని సమావేశ మందిరంలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే, 10 నెలలు గడిచినా మరమ్మత్తు పనులు ముందుకు సాగడం లేదని, చేసిన పనులు నాసిరకంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు ఎంపీడీఓ మేరీరోజ్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్కు 4 లక్షల రూపాయలు విడుదల చేయగా, ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు తప్ప గణనీయమైన పురోగతి కనిపించడం లేదు. ఈ వైరింగ్ పనులు కూడా నాణ్యత లేకుండా ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ జాప్యం మరియు నాసిరక పనులకు ఎంపీడీఓ పర్యవేక్షణ లోపమే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రజలు చెల్లించిన పన్నుల రూపంలోని నిధులను ఇలా దుర్వినియోగం చేయడం సరికాదని, ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్కు విడుదల చేసిన నిధులను రికవరీ చేయాలని, నాణ్యత లోపం మరియు జాప్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారుల నుండి తగిన స్పందన లేకపోతే, మరింత తీవ్రమైన ఆందోళనలకు దిగే యోచనలో ఉన్నట్లు ప్రజలు తెలిపారు.

# సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమం.....



**పాయకరావుపేట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మాసిపేట గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో"మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని 12 ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా శనివారం నాడు పాయకరావుపేట మండలం మాసిపేట మరియు సత్యవర%శీ% గ్రామాల్లో గ్రామంలో వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ డి. రమణ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ స్టాఫ్, ఎం ఎల్ హెచ్ . పి వి.ఝాన్సీ ఏ.ఎన్.ఎం . వై.శిరీష ఆశ కార్యకర్తలు కె .వరలక్ష్మి కె . వీర లక్ష్మి లింక్ వర్కర్ డి. నాగేశ్వరరావు యూత్ మెంబర్స్ గ్రామ ప్రజలు, మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# రసాయన వ్యర్థాలు మీరు తాగి మూగ జీవాలు మృతి



**నక్కపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో రాజయ్య పేట గ్రామానికి చెందిన బొందలపు విజయ్ అనే రైతు రెండు ఆవులు రసాయనాలు కలిసిన నీరుని తాగడం వలన ఈ ఘోరం జరిగిందంటూ రైతు అన్నరూ దీనికి గల కారణం రాజయ్య పేట గ్రామానికి ఆనుకొని ఉప్పుటేరు కలదు ఆ ఉప్పెటరులో హెట్రో కంపెనీ వారు 5 రోజుల కిందట పడిన వర్షానికి వ్యర్థ జలాలను నేరుగా వదలటం వలన అ నీరు త్రాగి పశువులు మరణించడం జరుగుతుంది అనీ పొల్యూషన్ అధికారులకు తెలియజేసిన కలెక్టర్ కి తెలియజేసిన హెట్రో కంపెనీ వారిపైన ఎటువంటి చర్య తీసుకోవడం లేదు వారి పైన చర్య తీసుకుని గతం లో కూడా ఇలాగే చాలా పశువులు మృతి చెందాయని వారి బాధను అర్థం చేశారు దీని ద్వారా నష్టపోయిన పాడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుచున్నాము ఆ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలు



జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్...

**అనకాపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన సాహసం, స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తితో మన వంతుగా తగిన దేశ సేవ చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమర యోధుడు,ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153 వ జయంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, డి.ఆర్.ఓ,జిల్లా అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కలెక్టర్ మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్‌వారిని ఎదురిస్తూ, తుపాకీకి ఎదురుగా నిలిచి, తన గుండె ను చూపిస్తూ నిలవడంతో ఆంధ్రకేసరి అయ్యారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయాత్మక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని కొనియాడారు. ఆయన దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుబ్బలక్ష్మి, రమామణి ఇతర జిల్లా అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

## ఎరువులుఅధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**మునగపాక ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని , ఎవరైన అధిక ధరలకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలియజేసారు.శనివారం ఉదయం కలెక్టర్ మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను వ్యవసాయ తీరు, ఎరువుల వినియోగం లభ్యత మరియు ధరలు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి వరి నాటులు నాటారు. ముఖ్యమైన కాంప్లెక్స్ ఎరువులు డి ఎ పి గ్రోమోర్ 19 : 19 : 19 అలాగే 17 :17 : 17 మరియు ఎకరాకు ఒక బస్తా (5 కేజీల బ్యాగు) వాడాలని సూచించారు. దమ్ములో యూరియా వేయకూడదని, ఒకవేళ యూరియా వేసినట్లయితే యూరియా తో పాటు సూపర్ పాస్ఫేట్ మరియు పొటాష్ వేయాలని సూచించారు. రైతులకు కావలసిన యూరియాని దగ్గరలో గల మునగపాక మండలంలో 17 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామన్నారు.రైతులను ఇతర సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వారికి లిఫ్ట్ ఇరిగేషన్ మరియు నీరు పారే తూములు పునరుద్ధరించాలని రైతులు కోరారు.

## ఎరువుల అమ్మకాలు చేపట్టి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్




**మునగపాక ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అచ్యుతాపురం గ్రామంలో తక్షణమే ఎరువులు అమ్మకాలు చేపట్టే రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో శనివారం రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా రైతులకు సకాలంలో యూరియా అందజేయకపోవడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. వర్షాలు కురిసి పంటలకు యూరియా అవసరమైన పరిస్థితుల్లో ఎరువులు లేక రైతులు వెనుతిరిగే పరిస్థితి ఉందన్నారు. రైతుల పక్షపాతులమని ఊదరగొట్టే కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఒక్క మండల కేంద్రం మునగపాక లోనే 100 టన్నుల ఎరువులు అవసరం అవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో అరకొరగా యూరియా పంపిణీ చేయడంతో అన్నదాతలు ప్రైవేట్ షాపులను ఆశ్రయించి రూ. 350 నుండి 400 లతో కొనే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న మండల తాసిల్దారు, వ్యవసాయ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, రైతులు బొడ్డేడ ముసలి నాగ అప్పారావు, పెంటకోట సాయి, ఆడారి యుగంధర్, వడిశెట్టి రమణ, ఆడారి గోవిందా, దాడి సూరిబాబు, వెలగా సూరప్పారావు, విల్లూరి త్రినాధ, దొడ్డి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఉపాధి పై అవగాహన కల్పించిన పిడి డిఆర్డిఏ శచీదేవి



**నక్కపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలం లో వెలుగు కార్యాలయం లో షెడ్యూల్ మండల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ శచీదేవి హాజరుకావడం జరిగింది, పిడి డి ఆర్ డి ఎ మాట్లాడుతూ జీవనోపాధి మెరుగుదలకు ప్రతి మహిళా తీసుకున్న బ్యాంకు రుణాలు మరియు స్త్రీనిధి ఋణాలు సద్వినియోగం చేసుకొని జి డి పి (. గ్రాస్డోమటిక్ ప్రొడక్ట్ )పెరుగుదల కి కృషి చేయాలని చెప్పారు,అదే విధంగా ప్రకృతి వ్యవసాయము చేయడం ద్వారా అధిక ధర సాధించడమే కాకుండా ఆరోగ్యం బాగుంటుంది అని చెప్పారు , జీవనోపాధి ల ప్రణాళిక లో భాగంగా ఆవులు మరియు గేదెలు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలు మేరకు ప్రక్క జిల్లా తుని సంతకు వెళ్ళి అనిమల్స్ కొనుగోలు చేసి తద్వారా పాల ఉత్పత్తి పెంచడమే కాకుండా జీవనోపాధి మెరుగుదల కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో వెలుగు ఏ పీఎం శ్రీనివాస్, సి సి లు అందరూ, ఏం ఎస్ ఏ గీత మరియు మండల సమాఖ్య అధ్యక్షురాలు అనంత లక్ష్మి , సెక్రటరీ మాధురి కోశాధికారి తేజా ,అన్ని గ్రామాల నుంచి ఇ సి సభ్యులు హాజరుకావడం జరిగింది.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలి, సిఐటియు






**అచ్చుతాపురం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న సందర్భంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఈరోజు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అచ్చుతాపురం లో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కూంద్రపు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు నష్టపోతారు వీరికి వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 25000 భృతి ప్రతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని ఇన్సూరెన్స్ ,ఫైన్ లు వంటివి రద్దు చేయాలని ఉబర్, వాలా వంటి సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని ,డీజిల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని ,ఆటో కొనుగోలుకు ఐదు లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల ఆటో స్టాండ్ నాయకులు ,సంతోష్, అచ్చుతాపురం యువశక్తి చోడమాంబిక యూనియన్ నాయకులు దమ్ము చండీ ,రాజు ,కర్రీ నాయుడు ,శ్రీను మరిడిమాంబ ఆటో యూనియన్ నాయకులు పైడికొండ ఎల్లారమ్మ ఆటో యూనియన్ నాయకులు ప్రవీణ్ జగన్నాపురం ఆటో యూనియన్ నాయకులు బి రమణ తదితరులు పాల్గొన్నారు.

# నవ్వుల పాలవుతున్న ఫారెస్ట్ సిబ్బంది

శ్రీశైలం ఎమ్మెల్యే టార్గెట్గామీడియా తప్పుడు ఆరోపణలు.

ఫిర్యాదులో లేని కుల దూషణ, వ్యక్తుల అపహరణ వంటి ఆరోపణలు.

వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే బుడ్డా విషయంలో గుడ్డిగా పరిగెత్తుతున్న వైసిపి నాయకులు.

కోతికి కొబ్బరి చిప్ప దొరికితే ఏం చేస్తుందో తెలిసిన ప్రతిపక్ష నాయకులు అదే తీరును అవలంబించారు

వాస్తవాలు తెలుసుకున్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.



**శ్రీశైలం ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 19వ తేదీన శ్రీశైల దేవస్థానం శిఖరం చెక్ పోస్ట్ సంఘటనలో ట్విస్ట్ లు నెలకొన్నాయి. ఫారెస్ట్ సిబ్బందిలో షెడ్యూల్ ట్రైబ్స్ కులానికి చెందిన అధికారి ఒకరు ఉన్నారని వారిని ఎమ్మెల్యే బుడ్డా కులం పేరుతో దూషించడంతో పాటు ఫారెస్ట్ సిబ్బందిని అపహరించినట్లు మీడియా సాక్షిగా ఫారెస్ట్ సిబ్బంది చేసిన ఆ ఆరోపణలు అన్ని అవాస్తవాలని కేసు నమోదుతో రుజువయ్యింది. శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 55/2025 కేసును పరిశీలించినట్లయితే వాస్తవాలు తెలుస్తాయి. ఘటన లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఫారెస్ట్ సిబ్బంది %ణ%. రామా నాయక్, %జీ%. మోహన్ కుమార్, %.ఖ%. గురవయ్య, %ా.ఖ%. కరిముల్లా, లు ఎక్కడ కూడా తమపై ఎమ్మెల్యే అనుచరులు బల ప్రయోగం చేసి మమ్మల్ని కిడ్నాప్ చేశారని, కులం పేరుతో దూషించారని ఫిర్యాదులో పేర్కొనలేదు. కానీ ప్రతిపక్ష వైసిపి నాయకులు మాత్రం మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఫారెస్ట్ సిబ్బందిని కిడ్నాప్ చేశారని, కులం పేరుతో దూషించారని ఎమ్మెల్యే పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని దొరికిందే అవకాశంగా భజన చేస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారు. ఈ విషయంలో నెం. 1 స్థానంలో ఫారెస్ట్ అధికారులు ఉండగా నెం. 2 స్థానంలో పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. నవ్వుల పాలైన మొట్టమొదటి వ్యక్తిగా వైసిపి నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలిచారు. వీరు వారి సొంత యూట్యూబ్ ఛానల్ లో మాట్లాడుతూ శ్రీశైలంలోని ప్రభుత్వ వసతి గృహం గెస్ట్ హౌస్ లో శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మద్యం సేవించి శిఖరం చెక్ పోస్ట్ చేరుకుని తాను అడవిగుండా దోర్నాల వైపు వెళ్లాలని చెక్ పోస్ట్ గేట్ తీయాలని ఫారెస్ట్ సిబ్బందితో గొడవపడి వారిని కులం పేరుతో దూషించినట్లు వారిని కిడ్నాప్ చేసి తిరిగి గెస్ట్ హౌస్ కు తీసుకు వెళ్లినట్లు మాట్లాడుతూ పిచ్చోడి చేతికి దొరికిన రాళ్లు విసిరినట్లు నాలుగు రాళ్లు విసిరి నవ్వుల పాలయ్యారు. అలాగే స్థానికంగా ఉండే మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తాను వాస్తవాలు తెలుసుకోకుండానే బుడ్డాపై నోరు పారేసుకోవడమే కాకుండా సాక్షి మీడియా సాక్షిగా అభాసు పాలయ్యాడు. అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిల భక్తుడై అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం ఎంతో భక్తితో నిష్టతో శివదీక్ష బూని ఎంతో పవిత్రంగా 41 రోజులు దీక్ష పూర్తి చేసి విరమణ చేసేటువంటి వ్యక్తి అయిన ఎమ్మెల్యే బుడ్డా టార్గెట్ గా దేవస్థానం గెస్ట్ హౌస్ లో మద్యం సేవించాడని ప్రజలను నమ్మించడంలో భాగంగా నిరాధార ఆరోపణలతో రెచ్చిపోయిన ప్రతి ఒక్కరికి చెంపపెట్టుల మారింది శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన ప్రథమ సమాచార నివేదిక (ఆధారంగా), ఆ యొక్క ఫిర్యాదులో మద్యం అన్న పదాలు ఎక్కడ కూడా నమోదు కాలేదు. కానీ ఒక తప్పుడు ఆరోపణ చేయడం ద్వారా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడంతో పాటు పరువుకు భంగం కలిగించేలా వైసీపీ నాయకుల చేష్టలు ఉడికిపోయాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తమ ఫారెస్టు సిబ్బందిని కిడ్నాప్ చేశారని మీడియా సాక్షిగా పేర్కొంటూ ఒక ఎమ్మెల్యే యొక్క గౌరవానికి భంగం కలిగించిన ఆ ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవు. ఒక చెయ్యని నేరాన్ని చేసినట్లు, జరగని నేరాన్ని జరిగినట్లు చట్టాన్ని తప్పుదారి పట్టించే ఏ వ్యక్తి అయిన, ప్రభుత్వ అధికారి అయిన చట్ట పరిధిలో నేరస్థులవుతారు. ఆ విధమైన వ్యాఖ్యలు చేసిన వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం శిఖరం చెక్ పోస్ట్ ఘటన నేపథ్యంలో భాగంగా ప్రెస్ మీట్ పెట్టిన ఫారెస్ట్ సిబ్బందిపై మరియు ప్రతిపక్ష వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఆ దిశగా వెళు_న్నట్లు ఇప్పటికే సమాచారం తెలుస్తుంది. ఏది ఏమైనా అటు అధికారులు ఇటు ప్రతిపక్ష నాయకులు టార్గెట్గా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఉన్నారని తెలుస్తుంది. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందో, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చట్టపరంగా ముందుకు వెళ్లనున్నారో వేచి చూడాలి.

# నిబద్ధతకు దక్కిన గౌరవం

పార్టీ పేరును ఇంటిపేరుగా మార్చుకున్న టీడీపీ కరిముల్లా

మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్‌గా కరిముల్లా నేడు ప్రమాణస్వీకారం

పట్టణంలో భారీ ర్యాలీ.. తరలిరానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

**చిలకలూరిపేట ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** తెలుగు దేశం ఆవిర్భావం నుంచి కొనసాగిన ప్రయాణం ఈయనది. పార్టీ పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న నిబద్ధతకు దక్కిన అవకాశం ఇది. చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీ కరిముల్లా అంటే తెలియని వారు ఉండరు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నేటి తరం యువతకు ముందుండి నడిపించే కరిముల్లాకు టీడీపీ అధిష్ఠానం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవి కేటాయించింది. ఆదివారం చిలకలూరిపేట నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా షేక్ కరిముల్లా, ఆయనతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేయనున్నారు.

**నిబద్ధతకు దక్కిన గౌరవం ..**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కరిముల్లా పార్టీలో కొనసాగాయి. పట్టణంలోని పాత ఐదో వార్డు పార్టీ అధ్యక్షుడిగా మొదలైన ఆయన ప్రస్థానం రాష్ట్ర స్థాయి కార్యనిర్వహక కార్యదర్శి వరకు కొనసాగింది. చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పాటు కొనసాగాయి. అక్కడి నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శిగా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అత్యధిక కాలం సేవలు అందించారు. ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాకకార్యదర్శి ?గా కొనసాగుతున్నారు. రాజకీయ జీవితంలో మూడు తరాలను చూసిన ఏకైక నాయకుడు కరిముల్లా అనే చెప్పవచ్చు. పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ అధిష్ఠానం పిలుపు ఇస్తే ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసే నిబద్ధత ఈయన సొంతం. గతంలో గుంటూరు ఎంపీ స్వర్గీయ లాల్‌జాన్‌బాషా గెలుపులోనూ, అనంతరం ఎంపీ నిధులను చిలకలూరిపేట నియోజకవర్గంలో అత్యధికంగా రాబట్టి నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. అసెంబ్లీ, పంచాయితీ, మున్సిపల్ ఎన్నికలు ఏవైనా పార్టీలో కరిముల్లా కీలకంగా వ్యవహరిస్తారు. గతం నుండి చిలకలూరిపేట నియోజకవర్గంపై ఆయనకు ఉన్న పట్టు, ఆయా ప్రాంతాల వారిగా పార్టీకి ఉన్న బలం, బలహీనతలను అంచానా వేసి ఆయా ఎన్నికల్లో ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరిస్తుంటారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గెలుపులోనూ కరిముల్లా పాత్ర కీలకం. అందుకే పార్టీలో పెద్దగా వ్యవహరిస్తున్న కరిముల్లాకు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి రావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేసిన కృషిని పలువురు అభినందిస్తున్నారు. చిలకలూరిపేట చరిత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రెండు సార్లు కూడా ముస్లిం మైనార్టీలకు



కట్టబెట్టి ముస్లింల పట్ల టీడీపీ చిత్తశుద్ధిని నిరూపించుకుంది. గతంలోనూ ఎస్ఎస్ సుభాని, ప్రస్తుతం కరిముల్లాకు టీడీపీయే చైర్మన్ పదవిని కేటాయించటం విశేషం.

**నేడు ప్రమాణస్వీకార మహోత్సవం..**

చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ గా పిల్లి కోటేశ్వరావుతో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయచున్నారు. ఇందుకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గుర్రాలచావిడి నుంచి ర్యాలీగా చౌత్రసెంటర్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ఎన్ ఆర్‌టీ సెంటర్ మీదుగా మార్కెట్‌యార్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే ప్రమాణస్వీకర సభకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడా అరవింద్ బాబు,ఎమ్మెల్సీ సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరుకానున్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత......

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మన చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగ ఉంచడం మన అందరి బాధ్యత ఆని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు.ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వచ్ఛందంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగిస్తూ సిబ్బందికి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని తీసుకోవడం ద్వారా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై అవగాహన కల్పిస్తున్నమన్నారు అందులో భాగంగా ఈ ఆగష్టు నెల “వర్షా కాలం పరిశుభ్రత” నివాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర



కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన నివారణా చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులు%ఎ%వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రత తోపాటు సామాజిక పరిశుభ్రత కూడా చాలా అవసరమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేసి స్వచ్ఛగ్రామాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



ఫాగింగ్ మిషన్లను వినియోగించడంపై ప్రతీ గ్రామ పంచాయితీలో శిక్షణ ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు. స్వర్ణంధ్ర- స్వచ్ఛాంధ్ర సాధనకు కలిసికట్టుగా కృషి చేస్తామని అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన, భూ పరిపాలన విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుని భక్తులకు పంపిణీ



**అనకాపల్లి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో తుమ్మపాల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మట్టి విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాదా రత్నాకర్ మాట్లాడుతూ ప్రజలందరూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రకృతి సిద్ధంగా జరుపుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వంటి పదార్థాలను వాడకుండా సాంప్రదాయ పద్ధతిలో ప్రకృతి సంబంధ వస్తువులతోనే వినాయక చవితి వేడుకను చేసుకోవాలని అన్నారు. ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో నిబద్ధకం చేసినప్పుడు అవి విషపూరితమైన రసాయనాలను విడుదల చేస్తాయని అవి నీటిలో జీవించే జీవులకు హాని కలిగిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి వాటిని ఒక కుండీలో నిమజ్జనం చేసి దానిలో మొక్క నాటే సాంప్రదాయాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. తద్వారా ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ అందుతాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డపాటి చిన్న రాజారావు, కర్రీ బాబి, నడిపెల్లి బోసు బాబు, పెంటకోట వేగులమ్మ నాయుడు, ఆడారి నాగరాజు, ముత్తుత్తి మహేష్, కోసూరి వెంకటేష్, కొత్తపల్లి చిరంజీవి, ఆడారి నాగరాజు, కరణం సోమనాయుడు, ముత్త నూక నాయుడు, అనపరెడ్డి సాగర్, బొడ్డపాటి గంగా శ్రీనివాసరావు, కొణతాల జగదీష్, వెలగా బుజ్జి,జెర్రిపోతుల ధర్మారావు, పోలిన సత్యారావు, ఉండ్రాల కన్నరావు, నాదవరపు కుమార్, మొల్లి రమణబాబు, కోడి నాగేశ్వరరావు, కోటిపల్లి శ్రీను, యండపల్లి బ్రహ్మాజీ, కంచరపు రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో నిజం సిక్స్ టీవీ

-పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** సమాజ సేవలో నిరంతరం పోరాటం చేస్తూ ఒకరికొకరు పోరాడుతున్నారు అంటే రెండు వర్గాలు మాత్రమే ఉన్నాయి అందులో పోలీసు వర్గం జర్నలిస్టులు ఈ రెండు వర్గాలు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కలిసి పోరాటం చేస్తూనే ఉంటాయి అందులో భాగంగానే కామారెడ్డి పట్టణ కేంద్రంలో మునుపెన్నడు ఎరుగని రీతిలో నిజం సిక్స్ టీవీ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రస్తుత సమాజంలో ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాలలో మద్యం సేవించి వాహనం నడపడం అలాగే మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడిపించడం ఇటువంటి తరహా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని నిజం సిక్స్ టీవీ స్టిక్కర్లను తయారు చేయించారు. ఆ స్టిక్కర్లను జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి డిఎస్పి చైతన్య రెడ్డి అడిషనల్ కలెక్టర్ విక్టర్, పట్టణ సిఐ నరహరి, డిసిసి జనరల్ సెక్రెటరీ కిరణ్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# వడ్డీ వ్యాపారుల ఇళ్లపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

-ఉదయం 5 గంటల నుండి హడలెత్తించిన టాస్క్ ఫోర్స్..

-ఉలికిపడి బీపీలు పెంచుకున్న వడ్డీ వ్యాపారులు..

-సుమారు ఐదు కోట్ల ప్రామిసరీ నోట్లు, చెక్కులు, 13 లక్షల 94 వేల నగదు స్వాధీనం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు శనివారం ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో వడ్డీ వ్యాపారుడు బింగి శ్రీనివాస్ ఇంట్లో ఉదయం 5 గంటలకు టాస్కోర్స్ పోలీసులు దాడి చేసి 13 లక్షల 48 వేల నలదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలోని రంగాచారి నగర్ లోని వనం రామవ్వ ఇంట్లో 45 వేల నగదు, ఇద్దరు వడ్డీ వ్యాపారాల నుండి మొత్తం 13 లక్షల 94 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత ఆర్మూర్ పట్టణం వనం రామవ్వ, రాజారాం నగర్ లో దేవేందర్, జర్నలిస్టు కాలనీలో వనం రవి, దాసరి మీనాక్షి, దాసరి సాయిలు, టీచర్స్ కాలనీలో దయాల్ సునీల్ మొత్తం ఏడుగురు ఇళ్లపై టాస్క్ ఫోర్స్




పోలీసులు దాడులు చేశారు. సిఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏడు పోలీసు బృందాలతో దాడులు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు మొదలైన టాస్క్ ఫోర్స్ దాడులు మధ్యాహ్నం వరకు కొనసాగాయి.

**బీపీలు పెంచుకున్న వడ్డీ వ్యాపారులు**

సుర్బిర్యాల్ గ్రామంలో వడ్డీ వ్యాపారుస్తుల ఇళ్లపై దాడులు జరుగుతున్న విషయం ఆర్మూర్ పట్టణానికి వ్యాపించడంతో వడ్డీ వ్యాపారస్తులు ఇళ్లలో ఉన్న బంగారం, నగదు, ప్రామిసరీ నోట్లు, చెక్కులను ఇతర ప్రాంతాలకు సురక్షితంగా తరలించారు. టాస్క్ ఫోర్స్ దాడులతో వడ్డీ వ్యాపారుల్ బీపీలు పెరిగిపోయాయి.

# ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి....



తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆందోళన....

**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి ఆధ్వర్యంలో శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు మండలంలోనిపాక సమీపంలోని పెద్దవారిపై హై లెవెల్ వంతెనలను నిర్మించాలని డిమాండ్ చేశారు. గుండ్లగూడెం గ్రామానికి వెళ్లే రైల్వే గేటు సమీపంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేసి, ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి యూరియా సరఫరా చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన నిర్లక్ష్యం వల్ల యూరియా బ్లాక్ మార్కెట్కు తరలిపోతుందని ఆరోపించారు. ఈ విధానం వల్లనే రాష్ట్రంలో ఎరువుల కొత్త ఏర్పడిందని అన్నారు. రైతులకు పంట రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని ఆరోపించారు. కెనాల్ కాల్వలో పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడం వలన గ్రామాలలో అభివృద్ధి కొంటుపడిందని ఆరోపించారు. ముందుగా స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో నుండి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా నాయకులు భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, వెంకటేష్, జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్, ఇంకో నాయకులు రాజు, బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, గడ్డం సందీప్, గిరిబోయిన పరశురాములు, శివ, పృధ్వి, సంతోష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.....

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

నిర్వాహకులకు సూచించిన సిఐ వెంకటేశ్వర్లు....

**మోత్కూర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని సి ఐ వెంకటేశ్వర్లు నిర్వాహకులకు సూచించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో నవరాత్రి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి హిందువుల పండుగ అని, ముస్లిం పండుగ మిలాద్నాబీలు ఒకేసారి వస్తున్నందున హిందూ, ముస్లింలు ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకుని, మతసామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం మండల పరిధిలో 120 గణేష్ మండపాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ సంవత్సరంవినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందాలని




సూచించారు. డిజె సౌండ్ ను పూర్తిగా నిషేధించాలని చెప్పారు. డీజే ను ఎవరు పెట్టకూడదని సూచించారు. సాధారణ మైకు, విద్యుత్ సౌకర్యం కోసం అనుమతులు పొందాలని చెప్పారు. మండపాల దగ్గర రాత్రిపూట కాపలా ఏర్పాటు చేసుకొని, సీసీ కెమెరాలను అమర్చాలని అన్నారు. విగ్రహాలను ప్రదర్శించేవారు, విగ్రహాలు తీసుకువచ్చి, నిమజ్జనం చేసే సమయంలో విధిగా రోడ్డు నియమాలు పాటించాలని అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం సేవించి ఉత్సవాలలో పాల్గొనకూడదని సూచించారు. ఎస్ ఐ కే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీల వారు ముందుగా తమ పేర్లను పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఇలాంటి గొడవలకు తావివ్వకూడదని చెప్పారు. కలిమిడిగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. పోలీస్ నియమనిబంధనలో ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ, శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహణ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు...




# సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా నాయకులు యాదగిరి డిమాండ్....

**మోత్కూర్ ఆగస్టు 23. (అఖండభూమి న్యూస్):** గ్రామాలలోని సమస్యల పరిష్కారం కోసం అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు బుల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని సదర్శాపురం, తాటిమట్ల గ్రామాల మధ్య గల బృందావనం కాలువపై కల్వర్టు ధ్వంసం అయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బృందావన్ కాల్వ పూర్తిగా చెత్తతో కూడిపోయినందున వెంటనే పోలిక తీయించి, మీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎనిమిది సంవత్సరాల క్రితం శిలాఫలకం వేసిన నేటికీ నిర్మాణం చేయకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే ఎస్సీ కాల్ లోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి, మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకొని, ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వృతిపత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, నాయకులు కురుమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, పిట్టల చంద్రయ్య, కురుమేటి సోమయ్య, సాంబయ్య, అన్నవరం సత్యనారాయణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# ఆఫీసులో ఎవరికి లంచాలు ఇవ్వద్దు

-సర్టిఫికెట్ల కోసం నేరుగా తాసిల్దారును కలవండి..

-ఆలూరు తాసిల్దార్ రమేష్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం వీఆర్ఏ రమేష్ ఒక్కొక్కరి నుండి 5 వేలు లంచం తీసుకుంటున్నాడని, మాజీ జెడ్పిటిసి రణధీర్ నుండి కులం సర్టిఫికెట్ కోసం లంచం తీసుకున్నాడని బాధితుడు ఆరోపించినట్లు పత్రికల్లో రావడంతో శనివారం తాసిల్దార్ రమేష్ ను వివరణ కోరగా బాధితుడు రణధీర్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డికి ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, వీఆర్ఏ కు 5000 లంచం ఇచ్చినట్లు తన దృష్టికి రాలేదన్నారు. కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం ఆఫీసులో ఎవరికి డబ్బులు ఇవ్వక్కర్లేదని, నేరుగా తాసిల్దారును సంప్రదించాలని ఆయన సూచించారు. ఆఫీసులో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకువస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి... ఎస్సై అశోక్



**వెల్దుర్తి ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** వినాయకుడి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై బి అశోక్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక ఉత్సవ తాత్కాలిక కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు నిర్ణయించిన రూట్ మ్యాప్ లోనే విగ్రహాలను తీసుకువెళ్లాలని తెలిపారు. డీజే లకు అనుమతులు లేవన్నారు. సాంప్రదాయబద్ధంగా పూజలు పునస్కారాలు నిర్వహించుకోవాలా తప్ప అల్లర్లకు తాగునీవకూడదని అన్నారు. వినాయకుడి ఉత్సవం పండగ వాతావరణం లా తప్ప వేరే రకంగా ఉండకూడదని అన్నారు. వినాయక నిమజ్జనాలు జరిగే రోజు 12 గంటల నుండి నిమజ్జనానికి బయలుదేరాలని సూచించారు. ఆకదాయాలు అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెల్దుర్తి లో నిమజ్జనం జరిగే రోజు స్పెషల్ పార్టీ పోలీసులు కూడా వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పిఎస్ఐ విద్య శ్రీ, ఏఎస్ఐ ఉత్సవ కమిటీని నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో కచ్చి.. బిఆర్ఎస్ తో దోస్తీ

-ఈనెల 25 నుండి బిఆర్ఎస్ పార్టీ తో విజయభారతి దోస్తీ..

-పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు..

-200 కార్లలో ర్యాలీగా వెళ్లి

టిఆర్ఎస్ భవన్ లో కేటీఆర్ సమక్షంలో చేరిక..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రం లోని కీ,శే,లు ఆలూరు గంగారెడ్డి కుమార్తె బిజెపితో దోస్తీ ఉన్న విజయ్ భారతి శుక్రవారం బిజెపి పార్టీ సభ్యత్వానికి, స్టేట్ కౌన్సిల్ పదవికి రాజీనామా చేసి విషయం సంచలన రేపింది. శనివారం ఆలూరు లోని ఆమె నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆర్మూర్ ప్రాంత రైతులు మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో రావడానికి గల కారణాలు ఏంటి అని మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ రైతులకు యూరియా పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, పథకాలకు ఆకర్షితురాలినై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆలూరు గంగారెడ్డి రైతుబిడ్డ విజయభారతి బి ఆర్ ఎస్ పార్టీలోకి వస్తే పార్టీ ఎంతో బలోపేతం అవుతుందని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చెప్పిన కారణంగానే పార్టీ మారుతున్నట్లు చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా టికెట్ వస్తుందని ఆశించి వెళ్తున్నారా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఇప్పుడు సాధారణ కార్యకర్త లాగానే పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఈనెల 25న ఆలూరు నుండి 200 కార్లలో నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రతినిధులతో, నాయకులతో, కార్యకర్తలతో, రైతులు, అభిమానులతో ర్యాలీగా తరలి వెళ్లి బిఆర్ఎస్ భవన్ లో జీవన్ రెడ్డి అధ్యక్షతన కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ ర్యాలీకి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు.




# ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ప్రదీప్ శర్మ ఎన్నిక.




**మోత్కూర్ ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మోత్కూర్ ప్రదీప్ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నాడు జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో నూతన అధ్యక్షుని ఎన్నిక కోసం ఎన్నికల నిర్వహించగా సభ్యులు మోత్కూర్ ప్రదీప్ శర్మ (మన తెలంగాణ)ను మూడోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మా శక్తి వెంకన్న (సూర్య), మోత్కూర్ రమేష్ (హెచ్ఎంటీవీ), ప్రధాన కార్యదర్శిగా కాపర్తి సైమన్ (ఐ న్యూస్), సహాయ కార్యదర్శులుగా కూరేళ్ల విష్ణు (నవ తెలంగాణ), కోశాధికారిగా కూరెళ్ళ వెంకట్ (10టీవీ), ప్రచార కార్యదర్శులుగా సూరారం నరసింహ (ముద్ర), గౌరవ అధ్యక్షులుగా కడారు నరసింహారెడ్డి (దిశ), పంగ నరసింహారావు (టీవీ5), గౌరవ సలహాదారులుగా చేవూరి అనిల్, పోచం కన్నయ్యలు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. తమపై నమ్మకంతో తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు....

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన చామల

**ఆలేరు ఆగస్టు 23 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలో గల నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం, కట్టంగూర్, నార్కట్పల్లి, రామన్నపేట మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడం కోసం ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను శనివారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుద్ధమైన నీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

